విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

గురువారం 21, డిసెంబరు 2023 4 పేజీలు

జాతీయ స్థాయిలో రుగ్బీ క్రీడలో

రాపూరు విద్యార్థిని భాను ప్రియ

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు లోనిప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువు తున్న ఎస్ జయ సింహ కుమార్తె భాను ప్రియ అండర్ 14 విభాగంలో స్కూల్ గేమ్ రుగ్బీ క్రీడలో ప్రతిభ కనపరిచింది. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. నవంబర్‌లో 18, 19, 20 తేదీలలో ఆదర్శ విద్యాలయం ప్రాంగణం కర్నూలులో జరిగిన పోటీలలో అత్యంత ప్రతిభ కనపర్చింది. జట్టు విజయానికి కారణమై జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. భువ నేశ్వర్‌లో (ఒడిషా)లో ఈ నెల 22, 23, 24, 25, 26 తేదీలలో జరగబోవు 64వ నేషనల్ స్కూల్ ఆటలు 2023-24లో ఆంధ్రప్రదేశ్ జట్టులో ఎస్. భాను ప్రియ ఆడనుంది. ఈమేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కె.లీలా కుమార్, పి.డి డాక్టర్ వి. విజయకుమారి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు అభినందించారు.

డెల్టా నాన్ డెల్టా అని రైతులపై వివక్ష చూపిస్తారా?

సోమశిల పుట్టినప్పటి బైలా ఇప్పటికీ అమలు చేస్తారా?

ఇదెక్కడి న్యాయ మంటూ ప్రశ్నలతో ఆసక్తి రేకెత్తిస్తున్న వంటేరు

విశాలాంధ్ర-జలదంకి: సోమశిల ప్రాజెక్టు ప్రారంభ దశలో 30 టీఎంసీల సామర్థ్యంతో ఉన్న సమయంలో ఏర్పాటైన బైలాను చూపిస్తూ, డెల్టా నాన్ డెల్టా అంటూ కావలి కాలువ రైతన్నలకు సాగునీటి విషయంలో పక్షపాతం వహిస్తున్నారని కావలి మాజీ శాసనసభ్యులు, వైఎస్సార్సీపీ రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం బ్రాహ్మణక్రాకలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సోమశిల ప్రాజెక్టు సామర్థ్యం 78 టీఎంసీలకు చేరినా కూడా డెల్టా నాన్ డెల్టా ఏమిటని, జిల్లా అంతా డెల్టాగా పరిగణించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కావలి కాల్వ కింద 1, లక్షా 25 వేల ఎకరాల భూమిలో వరి పంట సాగు అవుతుందని, కేవలం మూడు టీఎంసీల నీరు కేటాయించి కావలి కాలువ రైతాంగానికి జలదంకి మండలం రైతాంగానికి వివక్ష చూపారు అన్నారు. డెల్టా లో ఉన్న పొలం ఆక్వా కల్చర్, రియల్ ఎస్టేట్ లతో 50 వేల ఎకరాల లో పంటలు సాగు లేకపోయినా కూడా వాటిని కూడా ఉన్నట్టు చూపి నీటి కేటాయింపులు చేయడం దారుణం అన్నారు. కావలి కాలువ పరిధిలో 52 చెరువులు ఉన్నాయని ఈ చెరువులన్నింటికీ మొన్న కురిసిన మిచంగు తుఫాన్ తో నీళ్లు వచ్చాయన్నారు. అధికారులు ఈ చెరువులకు నీళ్లు ఇస్తామని చెప్తున్నారు తప్ప డైరెక్ట్ ఆయకట్టు పరిస్థితిని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమశిల ప్రాజెక్టు ప్రారంభ దశలో కావలి కాలువ పరిధిలో 28 వేల ఎకరాల ఆయకట్టు ఉందని, ప్రస్తుతం 1లక్షా,25వేల

2లో

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పొదలకూరులో 37 కోట్ల అభివృద్ధి : మంత్రి కాకాణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పొదలకూరు చరిత్రలో కనీవిని ఎరుగని విధంగా 2019 నుంచి ఇప్పటివరకు తన హయాంలో రూ 37 కోట్ల విలువైన అభివృద్ధి పనులను చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పొదలకూరు పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారు. పొదలకూరులో రూ. 30 లక్షలతో సిమెంట్ రోడ్లు, రూ. 80 లక్షల తో 33/11 కెవి విద్యుత్ లైన్ మార్పు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం నూతన ఆరోగ్య శ్రీ స్మార్ట్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని సంపూర్ణంగా అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. జనవరి నుంచి చెప్పిన మాట ప్రకారం 3000 రూపాయలు పింఛన్లు, నాలుగో విడత వైయస్సార్ ఆసరా, చేయూత పథకాలను అమలు చేయనున్నట్లు చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 25 లక్షలకు పెంచి నూతన ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను అందిస్తున్నట్లు చెప్పారు. మనదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు జరగడంలేదని, పేదలకు మంచి చేయాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారు. అలాగే ప్రజలకు అవసరమైన సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, సాగు, తాగునీటి సౌకర్యం కల్పించామని, మట్టి రోడ్డు లేకుండా పూర్తిగా సిమెంట్ రోడ్లు నిర్మించామన్నారు. దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న భూ సమస్యలను పరిష్కార మార్గం చూపించామన్నారు. పొదలకూరు పట్టణంలో తనకంటే ముందు అనేకమంది శాసన సభ్యులుగా పని చేశారని, వారందరి కంటే కూడా అధికంగా తన హయాంలోనే అభివృద్ధి జరిగిందని మంత్రి చెప్పారు. ప్రజలకు ఏం కావాలో అన్ని అడిగి మరీ చేస్తున్నామని, సుదీర్ఘకాలంగా విద్యుత్ లైన్లతో పొదలకూరు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇల్లు నిర్మించుకోవాలన్నా విద్యుత్ లైన్లు అడ్డుగా ఉన్నాయని, లైను మార్చుకోవాలంటే

2లో

ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యానవనాలను ప్రోత్సహించాలి

రాజ్యసభలో బీద మస్తాన్ రావు డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రాజ్యసభలో జీరో అవర్ నోటీసు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యాన వనాన్ని ప్రోత్సహించడంపై బీద మస్తాన్ రావు .మాట్లాడుతూ 2021-22 లో పండ్ల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని, సుమారు 1.8 కోట్ల టన్నుల పండ్లను ఉత్పత్తి చేసిందని మంత్రిత్వ శాఖ తెలిపిందని చెప్పారు. ఉద్యానవన రంగం రాష్ట్ర వ్యవసాయ అభివృద్ధికి కీలకమైనదని మరియు మామిడి, అరటి, బొప్పాయి మరియు నారింజ మొదలగు పండ్ల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ ముందున్నదని తెలిపారు. హార్టికల్చర్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆంధ్రప్రదేశ్ తన ఉత్పత్తులను ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేస్తూ ఒక ముఖ్యమైన ఉద్యానవన పంటల కేంద్రంగా మారాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పనిచేస్తుం దని బీదమస్తాన్ రావుపేర్కొన్నారు. ఉద్యానవన పంటల అభివృద్ధి ద్వారా రాష్ట్రంలో ఆహారం పోషకాహార భద్రతకు దోహదపడుతున్నది అని, రైతులకు వాతావరణాన్ని తట్టుకోగల మరియు అధిక-ఆదాయ ప్రత్యామ్నాయాన్ని అందిస్తుందని బీద మస్తాన్ రావు తెలిపారు.అయితే, ప్రపంచ ఉద్యానవన మార్కెట్‌లో భారత్ వాటా కేవలం ఒక శాతం మాత్రమే అనిఈ రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటుందని, చిన్న కమతాలలో పంటలను పండించుట, తగినంత నీటిపారుదల లేకపోవడం, పేలవమైన నేల నిర్వహణ, తగినంత రవాణా లేకపోవడం మరియు ఛిన్నాభిన్నమైన సరఫరా గొలుసులు ఈ జాప్యానికి దోహదం చేస్తాయని బీద మస్తాన్ రావు పేర్కొన్నారు. ఉద్యానవన పంటల ఉత్పత్తి పాడైపోయే స్వభావం కలిగి ఉండటం రాష్ట్రాలలో తగినంత కోల్డ్ స్టోరేజీ గిడ్డంగుల సౌకర్యాలు లేకపోవడం వల్ల పంటలు వృధా అవ్వడం, తద్వారా లాభాలపై ప్రభావం చూపుతుందనిబీదమస్తాన్ రావు తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించడం కోల్డ్ స్టోరేజీ సౌకర్యాలను విస్తరించడం వంటి అవసరమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఉద్యానవన పంటల అభివృద్ధికి కీలకం అని తెలిపారు. అందువల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యానవన రంగానికి మద్దతు ఇవ్వాలని మెరుగుపరచాలని, సుస్థిర వ్యవసాయానికి దాని సహకారాన్ని పెంచాలని ఈ రంగంలో మన దేశ ఎగుమతులను పెంచాలని బీద మస్తాన్ రావు ప్రభుత్వాన్ని కోరారు.

జగనన్న విదేశీ విద్యా దీవెనతోఉన్నత శిఖరాలు

జడ్పీ చైర్‌పర్సన్ ఆనంఅరుణమ్మ, జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: విదేశాలలో చదువుకోవాలని కలలుగనే విద్యార్థినీ విద్యార్థులకు జగనన్న విదేశీ విద్యా దీవెనతో పేరు పొందిన యూనివర్సిటీలో చదువుకునే అవకాశం కలిగిందని, ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న విదేశీ విద్యా దీవెన,సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహం పథకాలను బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కివారి ఖాతాల్లో జమ చేశారు. నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుండి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, మేయర్ స్రవంతి జిల్లా కలెక్టర్ఎం హరి నారాయణన్,ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి,పాల్గొని చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ ఆనంఅరుణమ్మ మీడియాతో మాట్లాడుతూ జగనన్న విదేశీ విద్యా దీవెన పదకం వల్ల ఎంతోమందికి విదేశాల్లో గొప్ప యూనివర్సిటీలలో చదువుకునే అవకాశం కలిగిందన్నారు. ముఖ్యమంత్రి అందించే ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. మంచి చదువుతో ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు మన ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. జిల్లాలో 20 మందికి జగనన్న విద్యా దీవెన పథకం కింద రెండు కోట్ల 5 లక్షల రూపాయలు సివిల్ సర్వీస్ ప్రోత్సాహం కింద ఐదుగురికి 5 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి వారి ఖాతాలో జమ చేశారని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూఎస్సీ ఎస్టీబీసీ మైనార్టీ ఈబీసీ విద్యార్థులలో సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షపాస్ అయినవారికిప్రోత్సాహంగాలక్షరూపాయలుప్రభుత్వం అందజేస్తున్నదని ,మెయిన్స్ పాస్ అయిన వారికి అదనంగా మరో 50 వేల రూపాయలు అందజేసి ముఖ్యమంత్రితోడ్పాటునందిస్తున్నారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం సివిల్ సర్వీసెస్ ప్రైవేట్ కోచింగ్ సెంటర్లకు మేలు కలిగేలా అరకొరగా అమలు చేస్తే జగనన్న ప్రభుత్వం అర్హులైన ప్రతి అభ్యర్థికి లబ్ధి చేకూరుస్తుంది అన్నారు. రాష్ట్రానికి చెందివిదేశాల్లో విద్యనభ్యసిస్తున్న అర్హులైన 390 మందికి 41.60 కోట్లు, సివిల్ సర్వీస్ పరీక్ష ప్రిలిమినరీలో ఉత్తీర్ణత సాధించిన 95 మందితో పాటు మెయిన్స్లో ఉత్తీర్ణస్ సాధించిన 11 మందికి ప్రోత్సాహంగా కోటి 50 లక్షలు ముఖ్యమంత్రి వారి

2లో

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

(మొదటి పేజీ తరువాయి)

చాలా ఖర్చుతో కూడుకున్న పని అని, ఈ డబ్బులను పొదలకూరు పంచాయతీ భరించే పరిస్థితి లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి విద్యుత్ లైన్ల మార్పిడికి 80 లక్షలు మంజూరు చేయించి పనులకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు. అలాగే పొదలకూరుకు తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నూతన పైపులైన్లు నిర్మిస్తున్నామని చెప్పారు. పాఠశాలల రూపురేఖలను సమూలంగా మార్చమని, ఏ ఒక్క సమస్య పెండింగ్లో లేకుండా ప్రజలు కోరుకున్న అన్ని పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధికి పెద్దపీట వేస్తూ జన రంజక పాలన అందిస్తున్నట్లు చెప్పారు. ప్రజలందరూ కూడా జరిగిన సంక్షేమం, అభివృద్ధి పనులపై ఆత్మ పరిశీలన చేసుకోవాలని, గతానికి ఇప్పటికీ తేడా గమనించాలని ఆయన సూచించారు. మీ కుటుంబంలో మంచి జరిగితే నన్ను ఆశీర్వదించండి అని అడిగిన ఏకైక ముఖ్యమంత్రి కూడా జగన్మోహన్ రెడ్డి అని, ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆశీస్సులను ముఖ్యమంత్రికి అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తొలుత పొదలకూరు సెంటర్లో ఏర్పాటు చేస్తున్న తన తండ్రి విగ్రహాన్ని మంత్రి పరిశీలించారు. అనంతరం పొదలకూరులో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై ఫ్లకార్డులతో నిర్వహించిన మోటార్ బైక్ ల ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తెనాలి నిర్మలమ్మ, విద్యుత్ శాఖ ఎస్ ఈ విజయన్, ఎంపీడీవో నగేష్ కుమారి, తాసిల్దార్ వీర వసంత కుమార్, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జగనన్న విదేశీ విద్యా దీవెనతో ఉన్నత శిఖరాలు

(మొదటి పేజీ తరువాయి)

ఖాతాలలో జమ చేశారన్నారు. ఇతర దేశాలలో పేరు పొందిన 50 యూనివర్సిటీలో ప్రవేశం పొందిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు కోటి 25 లక్షల వరకు, ఇతర విద్యార్థులకు కోటి రూపాయలు వరకు , ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. విమాన ప్రయాణం, వీసా ఖర్చులను ప్రభుత్వమే రియంబర్స్ చేస్తుందన్నారు.మేయర్ పి స్రవంతి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల విద్యాభివృద్ధికి ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రమేష్, వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి వెంకట, గిరిజన సంక్షేమ అధికారి పరిమళ తదితర అధికారులు పాల్గొన్నారు.

డెల్టా నాన్ డెల్టా అని రైతులపై వివక్ష చూపిస్తారా?

(మొదటి పేజీ తరువాయి)

ఎకరాల సాగు జరుగుతుందన్నారు. ఎప్పుడు కూడా జలదంకి మండలం రైతాంగానికి అన్యాయం జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకొని మరో రెండు టీఎంసీల నీటిని కేటాయిస్తే జలదంకి మండలం రైతాంగానికి న్యాయం జరుగుతుందన్నారు. మొన్న జరిగిన ఐఏబి సమావేశంలో 29 టీఎంసీల సోమశిల ప్రాజెక్టులో నీళ్లు ఉన్నాయని, తుఫాన్ ప్రభావంతో ఏడు టీఎంసీల నీళ్లు ప్రాజెక్టుకు చేరాయి అన్నారు. ఈ నెల రోజులపాటు డెల్టాకు ఇవ్వాల్సిన నీళ్లు మరో ఎనిమిది టీఎంసీల వరకు మిగిలాయన్నారు. మొత్తం 17 టీఎంసీల నీరు వచ్చినట్లేనని, కేవలం రెండు టీఎంసీలు నీళ్ల కేటాయింపు పెద్ద సమస్య కాదని ఆయన అధికారులకు పాలకులకు సూచించారు. ఈ విషయాన్ని జిల్లా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని తాను నెల్లూరు వెళ్లానని అందుబాటులో లేకపోవడంతో తిరిగి వచ్చానన్నారు. కావలి కాలువ డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ అధ్యక్షులు చేవూరి పాపిరెడ్డి మాట్లాడుతూ కావలి కాలువ రైతాంగం పై, ముఖ్యంగా జలదంకి మండల రైతాంగం పై నాన్ డెల్టా అని అధికారులు పాలకులు చూపిస్తున్న పక్షపాత వైఖరి పై తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. అవసరమైతే రైతన్నలతో కలిసి నిరసన చేపట్టేందుకు సిద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్, వల్లెపు ఏడుకొండలు, రఘురాం రెడ్డి ,వరంధామిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

వైఎస్సార్సీపీ నాయకునికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి వైఎస్సార్సీపీ నాయకుడి కుమార్తెకు అనారోగ్యంగా ఉండి ఆపరేషన్ చేయించుకునేందుకు నగదు అవసరమై ఉండడంతో తన స్వంత నిధులు రూ.లక్ష ఆర్థిక సహాయంగా అంద చేశారు. మండలంలోని బోయలచిరువెళ్ల వైఎస్సార్సీపీ నాయకులు రావూరు శ్రీనివాసులరెడ్డి కుమార్తెకు అనారోగ్యంగా ఉండడంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ముందస్తు ఆపరేషన్ నిమిత్తం గతంలోనే రూ. 5లక్షలు నిధులు మంజూరు చేయించారు. ఆపరేషన్కు మరింత నిధులు అవసరమవుతాయని తెలుసుకున్న ఎమ్మెల్యే మేకపాటి బుధవారం ఆత్మకూరులోని క్యాంపు కార్యాలయంలో రావూరు శ్రీనివాసులరెడ్డికి తన స్వంత నిధులు రూ.లక్ష చెక్కును అందచేసి కుమార్తె ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు.

వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు పేదలకు వరం.. జడ్పిటిసి మోడీ

విశాలాంధ్ర-ఉదయగిరి :వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు రాష్ట్ర పేద ప్రజలకు వరమని స్థానిక జడ్పిటిసి సభ్యులు మోడీ రామాంజ నేయులు పేర్కొన్నారు బుధవారం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలలో వైయస్సార్ ఆరోగ్యశ్రీ కార్డు ఒక ముఖ్యమైన పథకమని అన్నారు ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ సర్పంచ్ పావులూరి సామ్రాజ్యం అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ కన్వీనర్ గానుగుంటపల్లి ఓబుల్ రెడ్డి(సీఏం బిట్2 ఎంపిటిసి షేక్ పెద్ద మస్తాన్ ఎస్తాన్ శకునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి వక్ఫ్ బోర్డ్ జిల్లా డైరెక్టర్ గడాల్సి ఎస్తాని గ్రామపంచాయతీ ఉపాధ్యక్షులు షేక్ ముర్తుజా హుస్సేన్ మాజీ సర్పంచులు సుబ్బారెడ్డి అక్కుల్ రెడ్డి వైసీపీ నాయకులు గానుగుంటపల్లి శ్రీనివాస్ రెడ్డి అశోక్ సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సాక్షాత్తు కలెక్టర్ గిరిజనులకిచ్చిన భూములనూ ప్రభుత్వ భూములుగా నమోదు చేస్తారా?

విశాలాంధ్ర-జలదంకి: సాక్షాత్తు జిల్లా కలెక్టర్ అనంత రాము గిరిజనులకు ఇచ్చిన భూములను ప్రభుత్వ భూములుగా నమోదు చేశారంటూ కేశవరం సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని పరిశీలించి గిరిజ నులకు న్యాయం చేయాలని తాసిల్దార్ రమణారావును కోరారు. బుధవారం సోమశిల అధికారుల తో సమన్వయకర్త రాజగోపాల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం అనంతరం ఈ విషయం తాసిల్దార్ వద్ద రావిప్రసాద్ నాయుడు తెలియజేశారు. వివరాల్లోకి వెళితే అప్పటి కలెక్టర్ అనంత రాము తిమ్మసముద్రం గ్రామ పరిధిలో 53 మంది గిరిజనులకు ఐదు ఎకరాల వంతున కేటా యిస్తూ పట్టాలను మంజూరు చేశారు. గిరిజనులకు ప్రత్యేకంగా కాలనీని ఏర్పాటు చేసి పక్కా గృహాలు నిర్మించి ఇచ్చారు. గిరిజనులు కూడా కలెక్టర్ తమపై చూపిన ఆదరాభిమానాలను మరిచి పోకూడదు అనే ఉద్దేశంతో, ఆ కాలనీకి అనంతరం కాలనీ అని నామకరణం చేయించుకున్నారు. అయితే ఇటీవల సర్వేలో గిరిజనుల భూములను గవర్నమెంట్ భూములుగా నమోదు చేశారని సర్పంచ్ వద్ద గిరిజనులు తమ గోడును వెల్లబోసు కున్నారు. కనీసం గ్రామసభ నిర్వహించలేదని, ఇలా ఎలా నమోదు చేస్తారంటూ గిరిజనులకు అన్యాయం చేస్తారా అంటూ రావి ప్రసాద్ నాయుడు జలదంకి తాసిల్దార్ ను అడగడం కనిపించింది. ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి పెడితే అసలు విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఎంతైనా ఉంది.

బోగోలులో కేంద్ర ప్రభుత్వ పథకాలపై వీక్షిత్ భారత్

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలంలోని విశ్వ నాథరావుపేట బోగోలు మేజర్ పంచాయతీలలో బుధవారం కేంద్ర ప్రభుత్వ పథకాలపై వీక్షిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా దృశ్య రూపకాలను డిజిటల్ స్క్రీన్ పై ప్రదర్శించారు. మండల బిజెపి అధ్యక్షుడు నూకసాని శ్రీనివాసులు ఆ పార్టీ నాయకుల పర్యవేక్షణలో కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు వివరిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట సుబ్బారావు డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ బ్రిజిత అన్ని శాఖల అధికారులు సచి వాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పంచాయతీ రాజ్ విభాగ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులుగా కుమ్మర బ్రహ్మయ్య

విశాలాంధ్ర- కందుకూరు రూరల్: నెల్లూరు జిల్లా పంచా యతీ రాజ్ విభాగ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులుగా కుమ్మర బ్రహ్మ య్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా కుమ్మర బ్రహ్మయ్య స్థానిక శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియ జేశారు. బ్రహ్మయ్య మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి పార్టీ గుర్తింపు ఉంటుందని వెల్లడించారు. అనంతరం వైసిపి నాయకులు బ్రహ్మయ్యకు దృశ్శాలువ కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు గంగవరపు వెంకటరావు, మాజీ ఏఎంసి చైర్మన్ తోకల కొండయ్య కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు, అప్పన బోయిన రామయ్య, మర్లపాడు మాజీ సర్పంచ్ బుర్ర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి నెల్లూరు జిల్లా బిసి సెల్ జాయింట్ సెక్రటరీగా వల్లూరు కోటేశ్వర రావు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: వైఎస్ఆర్సిపి అధి నేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా తమ పార్టీ తరపున వైసిపి నెల్లూరు జిల్లా బీసీ సెల్ జాయింట్ సెక్రటరీగా వల్లూరు కోటేశ్వ రరావుని నియమించడం చాలా అభినందనీయం అని పలువురు నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. పార్టీలో కీలకంగా వ్యవహరించి జిల్లా నలుమూలల తిరిగి ప్రచారం చేసినటువంటి వ్యక్తికి తగిన గుర్తింపు ఇచ్చిన ఎమ్మెల్యే మాగుంట మహీధర్ రెడ్డికి, సీఎం జగన్మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

కుక్కల బెడద అరికట్టాలని వినతి

23

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : స్థానిక 47వ డివిజన్ పరిధి లోని రాజేందర్ నగర్ లో కుక్కల బెడద అధికంగా ఉం దని, అరికట్టాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి యశ్వంత్ సింగ్ మునిసిపల్ అధికారు లను కోరారు. ఈ మేరకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యశ్వంత్ సింగ్ మాట్లాడుతూ రాజేంద్ర నగర్, కుక్కల గుంట ప్రాంతంలో కుక్కలు ఎక్కువగా ఉన్నాయన్నారు. తక్షణమే సంబంధిత అధికారుల స్పందించి కుక్కల బెడద అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్తీక్, చెంగయ్య, మనీ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పలువురికి అభినందనలు

విశాలాంధ్ర-ఆత్మకూరు: పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయించిన మేరకు పార్టీ పదవులు పొందిన ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన పలువురిని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అభినందించారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ పదవులు పొందిన పలువురు బుధవారం ఎమ్మెల్యే విక్రమ్ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులుగా ఎంపికైన గంధళ్ళ లక్ష్మీ, జిల్లా ఐటీ వింగ్ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన నాపా యువరాజ్, తదితరులు ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

ధర్మ ప్రచార వారోత్సవాలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : చిల్లకూరు మండలం, కనుపూరు గ్రామం లోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం ఆధ్వర్యంలో ధర్మ ప్రచార వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు కృష్ణపట్నం శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జనార్ధన్ రెడ్డి బుధవారం తెలిపారు. అమ్మవారి ధర్మ ప్రచార వారోత్సవాల్లో భాగంగా ఈనెల 22వ తేదీ ముత్తుకూరులోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద అమ్మవారి ధర్మ ప్రచార యాత్ర వస్తుందని ఉదయం 9 గంటలకు అమ్మవారికి పంచామృత అభిషేకం, సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.

ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంచినీరు సరఫరా

విశాలాంధ్ర-కందుకూరు రూరల్:కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 11 వ వార్డు ఆనందపురం గ్రామంలో 7 రోజుల నుంచి మంచినీటి సరఫరా నిలిచిపోయింది. మున్సి పాలిటీ అధికారులకు ఫోన్ ఫోన్ చేసినప్పటికీ నామమాత్రంగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తూ ఉన్నారు. ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్న నీరు సరిపోక, గ్రామస్తుల అవస్థలు పడుతున్నా రని తెలుసుకున్న కందుకూరు నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు వెంటనే స్పందించారు. టాంకర్ ద్వారా గత 4 రోజుల నుంచి రోజుకి 2 ట్యాంకర్ల నీటిని సర ఫరా చేస్తున్నారు. సమస్య ఎప్పుడు వచ్చినా తమకు సమాచారం అందిస్తే, సహకారం అందిస్తానని నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామాల్లోని సమస్యలు పరిష్కరిస్తాం: మేకపాటి

విశాలాంధ్ర-ఉదయగిరి: గ్రామాల్లో నిలబడి ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం మం డల పరిధిలోని జి అయ్యవారిపల్లె గ్రామంలో రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు అదే విధంగా ఉదయగిరి బందగానిపల్లి ఘాట్ రోడ్ అతి త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తామని అన్నారు ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సీఎం ఓబుల్ రెడ్డి గ్రామ సర్పంచ్ రమణ సిగునాలపల్లి సర్పంచ్ కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి మాజీ మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి మాజీ సర్పంచులు హక్కుల రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

తాపీ మేస్త్రీలు, భవన నిర్మాణ కార్మికులకు ఇండియా సిమెంట్స్ అవగాహన

విశాలాంధ్ర-రాపూరు: ది ఇండి యా సిమెంట్స్ వారు బుధవా రం రాపూరు పట్టణంలోని మైన్ రోడ్డు లోని శివకుమార్ సిమెంట్స్ వద్ద తాపీమేస్త్రి మరి యు భవన నిర్మాణ కార్మికులు కు అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ అవగాహన సద స్సులో భవననిర్మాణం నందు నూతన వరవడులని వివరిం చారు. ఈ అవగాహన కార్యక్ర మములో ఇండియా సిమెంట్స్ నెల్లూరు ఏరియా రీజినల్ మేనే జర్ కడా. రమేష్, ఏరియా టెక్ని కల్ ఎగ్జిక్యూటివ్ మాధవ్ కృష్ణ, ఏరియా సేల్స్ ఎగ్జిక్యూటివ్ కార్తీక్.మరియు శివకుమార్ సి మెంట్స్ యజమాని శివనాయ డు పాల్గొన్నారు.ది ఇండియా సిమెంట్స్ వారి కోరమండల్ కిం గ్ సిమెంట్ మరియు ది చంప్స్ యాప్ ద్వారా బహుమతి పొం దిన తాపీ మేస్త్రీలకు బహుమ తులు ప్రదానం చేశారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులుగా నాగరాజు, అంకయ్య

విశాలాంధ్ర-ముత్తుకూరు : తిరుపతి జిల్లా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జిల్లా వైస్ ప్రెసిడెంట్‌గా ముత్తుకూరు మండలం, పంట పాలెంకు చెందిన దుంపల నాగరాజు తిరుపతి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గాను, అదే గ్రామానికి చెందిన అంకయ్య జనరల్ సెక్రటరీ గాను నివిస్తూ రాష్ట్ర పిసిసి కార్యాలయం నుండి అధికారికంగా ఉత్తర్వులు అన్యాయని బుధవారం వారు తెలిపారు. అనంతరం వాళ్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ తాము చేసిన సేవలకు గుర్తించి, మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ ఆశీస్సులతో పార్టీలో పదవులు దక్కాయని వారు తెలిపారు.

జిల్లావ్యాప్తంగా పీపుల్స్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ ఎడ్యుకేషన్ సేవలు

ప్రశంస లందుకుంటున్న ట్రస్ట్ పోతేగుంట మల్లికార్జున

విశాలాంధ్ర- మనుబోలు : మనుబోలు మండల కార్యాలయంలో చిరుద్యోగం చేసుకుంటూ సేవా కార్యక్రమాలు చేయాలని తపనతో తనకు వచ్చే జీవితంలోనే సేవలు చేయడం గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రాంరబించాడు. చిల్లకూరుకు చెందిన పోతే గుంట మల్లికార్జున్ రావు ఇందులో భాగంగా గూడూరు మనుబోలు చిలకూరు పోటు పాలెం లోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా తమ ట్రస్టు ద్వారా విస్తృతం చేశారు. ముఖ్యంగా ఎస్టీలకు చదువులు పట్ల అవగాహన కల్పిస్తూ వారికి ఉచితంగా బట్టలను అందజేస్తూ తమ ట్రస్టును ముందుకు తీసుకు వెళ్తూ వస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఎస్టీ కాలనీలో సొంత నిధులను వెచ్చించి పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలను చేస్తున్నారు. ఈయన సేవలను గుర్తించి ప్రముఖ యూనివర్సిటీ డాక్టర్ కూడా ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా చిన్నపాటి ఉద్యోగం నిరుపేద పిల్లల పట్ల ప్రేమ చూపిస్తూ వారికి గురుకులం పాఠశాలలో అవకాశాలు ఉన్నాయంటూ విద్య పట్ల అవగాహన కల్పిస్తూ తమదైన శైలిలో ముందుకు సాగుతున్నాడు .జిల్లా వ్యాప్తంగా మల్లికార్జునరావు స్థాపించిన పీపుల్స్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ డెడికేషన్ ట్రస్ట్ కు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆయన చేసే సేవ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఉన్నతాధికారులు పాల్గొని మల్లికార్జునరావు ప్రశంసలతో ఉంచేత్తడం కూడా జరిగింది. జిల్లావ్యాప్తంగా ఎన్నో ట్రస్టులు లో పీపుల్స్ వెల్ఫేర్ చైల్డ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ విభిన్న శైలి ఉంటుందని చెప్పవచ్చు. ఈ సందర్భంగా ఆయన విశాలాంధ్ర మనుబోలు ప్రతినిధితో మాట్లాడుతూ నిరుపేదలందరూ చదవాలి ఎదగాలి అన్న ఉద్దేశంతో తాను తన ట్రస్టు ముందుకెళుతుందని చెప్పారు. ముఖ్యంగా ఎస్టీలకు చదువు పట్ల అవగాహన కల్పించి వాళ్ళ తల్లిదండ్రులను చైతన్యం చేసి వ్యక్తి ఒక్కరిని చదివించే విధంగా తాను తమ ట్రస్టు కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా వారికి కావాల్సిన సదుపాయాలను అందిస్తున్నామని అన్నారు. ఎవరైనా చదువుకోవాలని శ్రద్ధ ఉంటే తమ ట్రస్టును సంప్రదిస్తే పిల్లలకు చదివేందుకు తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ముఖ్యంగా నిరుపేద ఎస్టిలకు ప్రాధాన్యత ఇస్తూ తమ ట్రస్టు ముందుకు వెళ్తుందని తెలిపారు.

అంగన్వాడి సెంటర్ల తాళాలు కాదు.. అంగన్వాడీల గుండెలను

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీలందరూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కందుకూరు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నుండి ఎల్ఐసి ఆఫీసు వరకు భిక్షాటన కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా ప్రజల నుండి అంగన్వాడీలకు మంచి సానుభూతి లభించింది మీరు చేస్తున్న పోరాటం న్యాయమైనది మీరు తక్కువ జీతాలతోటి ఎక్కువ పని చేస్తున్నారు ప్రభుత్వం వెంటనే మీకు వేతనాలు పెంచి సమస్యని పరిష్కారం చేయాలని మేము కూడా కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ భిక్షాటనలో 14 485 రూపాయలు ప్రజలు అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు సిఐటియు నాయకులు ఎస్ఎ గౌస్, కందుకూరు అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు కే రాజేశ్వరి ఎస్.కె రహమతున్నీస, ప్రభావతి, ఎస్ సరస్వతి, ఎస్ కే శంషాద్, ఏ అనురాధ, శశి, జ్యోతి, సిహెచ్ ఉమామహేశ్వరి కే అరుణ ప్రాజెక్టు పరిధిలో ఉన్న కందుకూరు ప్రాజెక్టు పరిధిలో ఉన్న అంగన్వాడీ టీచర్లు ఆయాలు అందరూ పాల్గొన్నారు.

నేడు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్

విశాలాంధ్ర - కావలి : పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని రెడ్ క్రాస్ భవనంలో గురువారం ఉదయం 9.30 గంటలకు కావలి పట్టణ స్థాయి, కావలి రూరల్ మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించబడునని జన విజ్ఞాన వేదిక కావలి పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కావలి పట్టణ, కావలి రూరల్ మండలం నుండి దాదాపు 40 స్కూల్స్ నుండి ముగ్గురు విద్యార్థులు చొప్పున 120 మంది విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొంటారని, గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం ఉంటుందని, అలాగే జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కి ఎంపిక చేయబడుదురని తెలిపారు. టాలెంట్ టెస్ట్ విజయవంతం చేయుటకు పాఠశాల కరస్పాండెంట్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు తమ సంపూర్ణ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

చిన్నయ్య సూరి చిత్రపటం ఆవిష్కరణ..

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు డీకే మహిళా ప్రభుత్వ స్వయం ప్రతిపత్తి కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో పరవస్తు చిన్నయ్య సూరి 216 జయంతి సందర్భంగా చిత్రపటం ఆవిష్కరణ సభ జరిగింది. సంగీత విద్వాంసురాలు వత్సల అన్నమయ్య గీతాలాపన చేశారు. సభాధ్యక్షులు డీకే మహిళా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డా: గిరి పరవస్తు చిన్నయ్య సూరి లాంటి మహనీయుల కార్యక్రమం కళాశాలలో జరపటం విద్యార్థినిలు స్ఫూర్తి పొందేందుకన్నారు. ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ప్రముఖ భాషా పండితులు ఆలూరి శిరోమణి శర్మ పరవస్తు చిన్నయసూరి 1809లో శ్రీపెరుంబుదూర్‌లో జన్మించి 1862 లో మరణించారన్నారు. సంస్కృతం, తెలుగు, ప్రాకృత ద్రావిడ భాష తమిళంలో పండితుడు. అతను ఈస్టిండియా కంపెనీ యొక్క సుప్రీం కోర్ట్ న్యాయశాస్త్రపండితుడిగా పనిచేశాడు. అరసం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డా పెరుగు రామకృష్ణ పంచతంత్ర భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ కల్పిత కథల సేకరణ పాశ్చాత్య భాషలలోకి అనువదించబడిన తొలి భారతీయ పుస్తకాలలో ఒకటి అన్నారు. ఇది జంతు కథల మాధ్యమం ద్వారా మంచి ప్రభుత్వం పబ్లిక్ పాలసీ సూత్రాలను బోధిస్తుంది, పురాతన భారతీయ సమాజంలోకి ఒకకిటికీతెరుస్తుం దన్నారు.

చిన్నయసూరి నీతిచంద్రికను భాషా సంక్లిష్టతతో అందించాడు. తెలివైన ప్రవర్తనపై ఈ రచన యువమనస్సులను మేల్కొల్పడానికి ఒక అద్భుతమైన సాధనంగా ప్రసిద్ధి చెందిందని తెలిపారు. అనువాద రూపంలో ఈ భూమిపై చాలా దూరం ప్రయాణించింది. ఈ తరం వీటిని చదవడం ద్వారా నైతిక విలువలు పెంపొందించుకుని మెరుగైన పౌరులు కావచ్చన్నారు. అరసం నెల్లూరు జిల్లా అధ్యక్షులు డా: గంగిచెట్టి శివకుమార్ మిత్రలాభం, మిత్రబేధం రచనలలో చిన్నయ్య సూరి విలువైన విషయాలు జాతి కందించారన్నారు. నెల్లూరు బాలభావన్ సంచాలకులు సుభద్రాదేవి చిన్నయ్య సూరి పంచతంత్రం పిల్లలకు సంక్షోభాలకు పరిష్కారాలు సూచిస్తుందన్నారు. ఉపాధ్యాయుడు గుండాల నరేంద్ర బాబు పుస్తకం చదివితే తలెత్తుకుని జీవించవచ్చన్నారు..కళాశాల లోగో కర్త ప్రముఖ చిత్రకారులు రవిబాబు సూరి ఆయన బిరుదు అన్నారు. తర్వాత పరవస్తు చిన్నయ్య సూరి చిత్రపటం డా గిరి ఆహ్వానిత అతిథులు ఆవిష్కరించి పూలతో నివాళి అర్పించారు. తెలుగు శాఖ అధినేత్రి డా. కరుణశ్రీ వందన సమర్పణ చేశారు. కళాశాల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు విద్యార్థినులు పాల్గొన్నారు.

మాసాయిపేటలో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-ఉదయగిరి : మండల పరిధిలోని మాసాయిపేట లోని రామాలయం వద్ద కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం బుధవారం జరిగింది ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం ద్వారా 142 మంది వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న వారిని వైద్యులు పరీక్షించి అవసరమైన వారికి రక్త పరీక్షలు ఈసీజీ నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని పేదవాడి ఇంటి ముందు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్న ఏకైక నాయకుడు కాకర్ల సురేష్ అని మహిళలు కొనియాడారు నియోజకవర్గంలో జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచన మేరకు నియోజకవర్గంలో 211 రోజుల నుంచి ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య రథం ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. వైద్య శిబిరాలకు నియోజకవర్గంలో ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తుంది ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కాకర్ల అభిమానులు చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల ఆటల పోటీలను ప్రారంభించిన కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : పట్టణంలోని షాదీ మంజిల్ ఆవరణలో దివ్యాంగుల ఆటల పోటీలను కావలి తెలుగుదేశం నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి బుధవారం ప్రారంభించారు. అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక నాయకులు, 16వ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకట్రావు ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయన రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. క్రీడలను తిలకించారు. దివ్యాంగుల మానసిక ఉల్లాసం కోసం క్రీడలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు.

నిత్యావసర సరకులు, నగదు అందజేత

విశాలాంధ్ర - కావలి : గత రెండు సంవత్సరాలుగా రెండు కాళ్లు బోధకాలు కావడంతో నడవలేని పరిస్థితిలో ఉన్న పట్టణంలోని ముసునూరు చంద్రబాబు నాయుడు కాలనీకి చెందిన రామిశెట్టి వేణు కు బుధవారం కాపు నాయకులు నగదు, నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. అతని పరిస్థితికి చలించి వారి నివాసానికి వెళ్లి రూ.2000 నగదు, ఒక బస్తా బియ్యం, నిత్యావసర సరకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ శీను, సమ్మను వెంకటసుబ్బయ్య, సాదు శ్రీధర్, తోకల వెంకటేశ్వర్లు, పసుపులేటి బాబురావు, రామిశెట్టి కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల పరిధిలోని అలాగాయపాలెంలో ఏర్పాటుచేసిన వేరుశనగ రైతుల అవగాహన కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం కందుకూరు ప్రిన్సిపల్ సైంటిస్ట్ ప్రసాద్ బాబు అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో వేరుశనగ రైతులకు విత్తన శుద్ధి బోరాన్ ప్రయోగం వల్ల ప్రయోజనాలు కలుపు మందులు ఎరువుల తదితర విషయాలపై కూలంకుషంగా వివరించారు అనంతరం ఈ మధ్యకాలంలో రైతులను అతలాకుతలం చేసిన మిచాంగ్ తుఫాను వల్ల భారీగా దెబ్బతిన్న వేరుశనగ రైతులకు 80% సబ్సిడీపై విత్తనాలను అందజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని తిరుమల జ్యోతి మరియు వ్యవసాయ సహాయకులు స్థానిక రైతులు పాల్గొన్నారు

జగనన్న పుట్టినరోజును జయప్రదం చేయండి.. పరిటాల

విశాలాంధ్ర- వలేటివారిపాలెం : ఈనెల 21వ తేదీ గురువారం ఉదయం 9.00గంటలకు మండలంలోని వలేటివారి పాలెం సచివాలయం సమీపంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం జరుగునతుందని వైఎస్ ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీరస్వామి తెలియజేశారు. ,కనుక మండలంలోని జెడ్పిటీసీ, ఎంపీపీ,సర్పంచ్ లు,ఎంపిటీసీ సభ్యులు,మండల జేసీఎస్ కన్వీనర్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు,జగన్మోహన్ రెడ్డి అభిమానులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, వలంటీర్లు విజయవంతం చేయాలని కోరారు.

ప్రేమ,శాంతి,అహింసలను తెలియజేసేదేక్రిస్టమస్- శాఖవరపు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ప్రేమ శాంతి అహింసలను తెలియజెప్పేదే క్రిస్మస్ అని పి. హెచ్.పి రాష్ట్ర కోశాధికారి, జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ అన్నారు. బుధవారం పాత మున్సిపల్ కార్యాలయంలోని వృద్ధాశ్రమంలో ఒమేగా ప్రేయర్ మినిస్ట్రీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఏకకాలంలో అన్ని దేశాల్లో జరిగే క్రిస్మస్ సందర్భంగా పేదలు, బడుగు, బలహీన వర్గాలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందన్నారు. పండగల సందర్భంగా తోటివారికి భోజనము, నూతన వస్త్రాలను అందించడం బాధ్యతగా ప్రతి ఒక్కరు స్వీకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ గ్లోరీని ఆయన అభినందించారు. గత 8 సంవత్సరాల నుంచి మైదుకూరు, నెల్లూరు, విజయవాడ, బద్రిపల్లిలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఎంతోచదువుకొనిఉద్యోగం చేయకుండా సేవా కార్యక్రమాలను గ్లోరీ నిర్వహించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా విలువైన బెడ్ షీట్లు, పండ్లు వృద్ధులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ గ్లోరీ, అనుముల జయప్రకాష్, శ్వేత, సిరి, వృద్ధాశ్రమనిర్వాహకులు సుందరం తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి వస్తే మనబిడ్డల భవిష్యత్తులో మార్పు-అజీజ్, కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : టీడీపీ అధికారంలోకి వస్తే మన బిడ్డల భవిష్యత్తు మారినట్లేనని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని నారాయణ మెడికల్ కాలేజ్‌లో బుధ వారం నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో కలిసి 3,4,6, 8,9,10 డివిజన్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, గత ఎన్నికలకు నేటి ఎన్నికలకు భూమి ఆకాశానికి ఉన్న తేడా ఉందని, నేటి ఎన్నికలు పూర్తి గా కార్పొరేట్ ఎన్నికలు అయిపోయాయని అన్నారు. మన కర్మలను బట్టే ఫలితాలు ఉంటాయని మనం చేసే పనులను బట్టే మన భవిష్యత్తు మారబోతోందన్నారు. అందరం కలిసికట్టుగా పనిచేసి ప్రజా ప్రభుత్వ ఏర్పాటు కు కృషి చేయాలని సూచించారు.

మాదిగల యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : ఎస్సీ వర్గీకరణ సాధించడమే ధ్యేయంగా ఏపీ ఎమ్మార్పీఎస్, సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో జనవరి 31వ తేదీన చలో విజయవాడ మహాసభ నిర్వహిస్తున్నట్లు సీమాంధ్ర ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందింటి సుబ్బయ్య మాదిగ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవన్లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ విషయంలో ఎన్ని ప్రభుత్వాలు మారుతున్న మాదిగలను మోసం చేస్తూనే ఉన్నారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో వెంటనే ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు.సార్వత్రిక ఎన్నికల్లో మాదిగలకు టిక్కెట్లు కేటాయించాలని పాటు నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యత కల్పించిన వారికే మాదిగలు మద్దతు ఇస్తారని ఆయన ప్రకటించారు. వర్గీకరణతో పాటు మాదిగల హక్కుల సాధన లక్ష్యంగా నెల్లూరు నగరంలో ఫిబ్రవరిలో యుద్ధభేరి మహాసభ నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరిపోగు వెంకటేశ్వరరావు మాదిగ మాట్లాడుతూ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని ప్రకటించిన భారతీయ జనతా పార్టీ మాట తప్పిందని విమర్శించారు. వర్గీకరణ ఉద్యమాన్ని మందకృష్ణ మాదిగ తాకట్టు పెట్టారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు మాతంగి కృష్ణ, బర్రె శ్రీనివాసులు, వెంకట్రావు మాదిగ, కన్యకేశ్వరరావు, దేగ రాఘవేంద్ర ముదిగొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులోని జాతీయ రహదారి-16పై అండర్‌పాస్‌లు

రాజ్యసభలో ఫ్లైఓవర్లపై ప్రశ్నించిన వేమిరెడ్డి

04

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరులోని జాతీయ రహదారి-16పై అండర్ పాస్‌లు, ఫ్లై ఓవర్లను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రాజ్యసభలో జాతీయ రహదారుల అంశంపై ప్రశ్నించారు. 2019లో ఎన్.హెచ్.ఎ.ఐ(జాతీయ రహదారు ల ప్రాధికార సంస్థ) ద్వారా ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు జిల్లా గొలగమూడి జంక్షన్, చింతారెడ్డిపాలెం జంక్షన్ల వద్ద రెండు వెహికల్ అండర్ పాసులు, బుజబుజనెల్లూరు వద్ద రెండు ఫ్లైఓవర్ల నిర్మాణానికి ఏదైనా ప్రతిపాదన ఉందా, అయితే, పైప్రాజెక్టులపై ఎన్.హెచ్.ఎ.ఐ సర్వే పూర్తి చేయడంలో జాప్యానికి గల కారణాలు, సర్వేను ఏ తేదీలోగా పూర్తి చేస్తారు, ఎన్.హెచ్.ఎ.ఐ. డీపీఆర్‌ను ఎప్పుడు ప్రారంభిస్తుంది? అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్లను ఎప్పటిలోగా పూర్తి చేస్తుందన్న వివరాలను కోరారు.ఈ ప్రశ్నలకు కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ సమాధానం ఇస్తూ. నెల్లూరు జిల్లా గొలగమూడి జంక్షన్, సుందరయ్య కాలనీ జంక్షన్ బుజబుజ నెల్లూరు వద్ద ఎన్‌హెచ్ 16లో అభివృద్ధి పను లను ఇప్పటికే గుర్తించామ న్నారు. గొలగమూడి జంక్షన్ వద్ద వెహికల్ అండర్ పాస్ నెల్లూరు జంక్షన్ (బుజబుజ నెల్లూరు) వద్ద ఫ్లైఓవర్, సుందరయ్య కాలనీ జంక్షన్ వద్ద సర్వీస్ రోడ్డు నిర్మాణ పనులు మంజూరయ్యాయన్నారు. అయితే చింతారెడ్డిపాళెం జంక్షన్ లో వెహికల్ అండర్ పాస్ నిర్మాణ ప్రతిపాదన పరిశీలనలో లేదని వివరించారు.

వైసిపి విభాగాల్లో పదవుల పందేరాలు

విశాలాంధ్ర ముత్తుకూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల్లో బుధ వారం పలువురికి పదవులు ఇవ్వడం జరిగింది. జిల్లా ప్రచార కమిటీ జాయింట్ సెక్రటరీగా ఎంపీటీసీ సభ్యులు షేక్ నవీద్ భాష, జిల్లా మైనార్టీ సెల్ జాయింట్ సెక్రటరీగా షేక్ జావిద్ మున్నా, జిల్లా సేవాదళ్ సెక్రటరీగా వల్లూరు సర్పంచ్ పర్ల కొండ ప్రతాప్, జిల్లా ప్రచార కమిటీ విభాగం సెక్రటరీగా ఎల్లంగారి సాయి, జిల్లా స్టూడెంట్స్ విభాగం ఉపాధ్యక్షులుగా దువ్వూరు కృష్ణ శేఖర్ రెడ్డి, సెక్రటరీగా పుచ్చలపల్లి సాయి హర్ష లు ముత్తుకూరు మండలం నుండి పదవులు పొందారని మంత్రి కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది. దీంతో వారు మాట్లాడుతూ వైసీపీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయాన్ని కృషి చేస్తామని వారు తెలిపారు.

సాగునీరు పొదుపుగా వినియోగించండి -రైతులతో ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి

విశాలాంధ్ర-ఆత్మకూరు : సోమశిల జలాశయంలో నీరు తక్కువగా ఉన్న నేపథ్యంలో ఉత్తర కాలువకు 3 టీఎంసీల నీరే సాగునీటి కోసం విడుదల చేస్తారని రైతులు ఆ నీటిని పొదుపుగా వాడుతూ తమ పంటలను సాగు చేసుకోవాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్రెడ్డి అన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన బుధవారం సాయంత్రం ఆత్మకూరు, నువ్వూరుపాడు, యడవల్లి గ్రామాల రైతులతో మాట్లాడారు. మెరక మీద ఉండే నువ్వూరుపాడు తూముకు నీరు ఎక్కాలంటే ఆత్మకూరు చెరువుకు సాగునీరు నిరంతరం ప్రవహిస్తున్నప్పుడే సాధ్యమవుతుందని కేటాయించిన నీరు నిత్యం పారేలా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడాలని రైతులు కోరారు. అదే క్రమంలో చెరువుకు నీటిని సరఫరా చేసే ఏటికాలువకు మరమ్మతులు చేయించాలని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే విక్రమరెడ్డి మాట్లాడుతూ రైతులు కమిటీలుగా ఏర్పడి సాగునీటిని సద్వినియోగం అయ్యేలా చూడాలన్నారు. ఈకార్యక్ర మంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సీహెచ్ ఆదిశేషయ్య, కొండా వెంకటేశ్వర్లు,నువ్వూరుపాడు శ్రీనివాసులు రెడ్డి, గుండాల మునిరెడ్డి, నరసింహారెడ్డి, పాల్గొన్నారు.

ఉద్యోగులన్యాయమైనడిమాండ్లను పరిష్కరించాలి : బిటిఏ

విశాలాంధ్ర- నెల్లూరు : తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సమ్మెబాట పట్టిన నేపథ్యంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ వారికి సంపూర్ణ మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా బిటిఏ నెల్లూరు నగర అధ్యక్షులు షేక్ ఖాజా రహమతుల్లా మాట్లాడుతూ ఎలక్షన్లలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చకుండా తాత్సారం చేయడం దారుణమని, ఎస్ ఎస్ ఏ ఉద్యోగులను ప్రభుత్వం ఇబ్బంది పెట్టడం సరికాదని వెంటనే వారి సమస్యలను పరిష్కరించి, సమ్మెను విరమింప చేయాలన్నారు. వారు చేసే ప్రతి ఉద్యమానికి బహుజన టీచర్స్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని తెలిపారు.జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గరితోటి శ్రీనివాసులుమాట్లాడుతూఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలు నిలబెట్టుకోకుండా, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించకుండా , వాళ్ళకి నాలుగు నెలల నుంచి జీతాలు కూడా ఇవ్వకపోవడం దారుణమని, ఈ పద్ధతిని ప్రభుత్వం మానుకోవాలని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిటిఏ రాష్ట్ర కార్యదర్శి తిరుపతయ్య ,జిల్లా ప్రచార కార్యదర్శి కోలా కిరణ్ కుమార్, నెల్లూరు నగర ప్రధాన కార్యదర్శి తల్లూరి మల్లికార్జున, కోశాధికారి పెంచల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల పోరాటానికి కావలి ఉమెన్ ఫోర్స్ సంఘీభావం

విశాలాంధ్ర - కావలి : గత 8 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీలకు కావలి ఉమెన్ ఫోర్స్ సంఘీభావం తెలిపింది. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న అంగన్వాడీలను బుధవారం కలసి సమ్మెకు తమ మద్దతును తెలిపారు. తమ న్యాయమైన కోర్కెలను తీర్చి ఉద్యోగ భద్రత కల్పించమని ప్రభుత్వాన్ని కోరుతూ సమ్మెకు దిగిన అంగన్వాడీల ధర్నా న్యాయమైనదేనని, వారు కోరుతున్న పది కోరికలు ప్రభుత్వం మనసుపెట్టి తీర్చదలచుకుంటే పెద్ద భారం కాదని ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ సి.శారద, ఎస్.ప్రభావతి, కే.నాగమణి, టి.సుజాత పేర్కొన్నారు. ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఎన్నెన్నో ఉచిత పథకాలకు అయ్యే ప్రజాధనంలో ఈ ఖర్చు పట్టించుకునేంత ఎక్కువ కాదని, బడ్జెట్ కు భారమేమీ కాబోదని చెప్పారు. పెరిగిన నిత్యావసరాల ఖర్చుకు వారి జీతం ఏమాత్రం సరిపోవడంలేదని, ప్రభుత్వం కొనిచ్చేదాకా ఆగక, తమ జీతంలోనే కేంద్రం బాడుగ, పిల్లలకు పెట్టాల్సిన పౌష్టికాహారానికి కావాల్సిన సరకులను, గ్యాస్ సిలిండర్ ను కొనుక్కోవాల్సి వస్తున్నదని, కేంద్రానికి తీసుకున్న ఇంటి బాడుగను తమ జీతం నుండే పెట్టాల్సిరావడం అంగన్వాడీలకు మోయలేని బరువుగా ఉన్నట్లు అంగన్వాడీలు వ్యక్తంచేస్తున్నారని, ప్రభుత్వ సంక్షేమ ఉచిత పథకాలు ప్రజల చెంతకు చేరవేస్తూ, ప్రభిత్వానికి ప్రజలకు వారధిగా ఉంటున్న అంగన్వాడీలకు ప్రస్తుత నిత్య జీవితావసరాలు తీరడానికి నెల జీతాన్ని రు.26,000 కు పెంచడం సరైందని, సముచితమని అన్నారు. సుప్రీం కోర్టు చెప్పినట్లు వారికి గ్రాట్యూటీ ఇవ్వడం న్యాయసమ్మతమని, రిటైర్మెంట్ వయసును 60 చేయడం సమంజసమని, టిఎ, డిఎ ఇవ్వాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వేసివున్న తాళాలను సచివాలయ సిబ్బందిచేత పగలగొట్టించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. నాలుగేళ్ళ లోపు బాలలకు చదువులు, ఆటలు, పాటలు నేర్పి, పౌష్టికాహారాన్ని తల్లులవలె పెడుతున్న అంగన్వాడీల న్యాయమైన పది కోర్కెలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నెరవేర్చి, ముఖ్యమంత్రి తమ అక్క చెల్లెమ్మలను సహృదయంతో ఆదుకుని, అంగన్వాడీకి వెళ్లే పిల్లల మేనమామయ్యగా తనపేరు నిలుపుకోవాలని, భయపెట్టడం బెదిరించడం లేకుండా ప్రశాంతంగా సమ్మెను విరమింపజేయాలన్నారు. ప్రభుత్వం ఏ సభలను ఏర్పాటు చేసినా మహిళలను తరలించడంలో ఇతోధిక కృషి చేస్తూ, సభలను విజయవంతం చేసేది అంగన్వాడీలేనని గుర్తుంచుకుని, ఎన్నికలు వస్తున్నతరుణంలో సమ్మెను తమకు అనుకూలంగా మలచుకునే విజ్ఞతతో ప్రభుత్వం మెలిగి తక్షణమే సానుకూలంగా స్పందించి ప్రశాంతంగా సమ్మెను ముగింపజేయాలని కోరారు.

అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేయాలి

నేతలను బట్టి నీటి కేటాయింపులా?

ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి సూటి ప్రశ్న

విశాలాంధ్ర-జలదంకి: సోమశిల ప్రాజెక్టు పరిధిలోని అన్ని ప్రాంతాల రైతులకు సమన్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, డెల్టా నాన్ డెల్టా అంటూ, మంత్రి ఎమ్మెల్యే అంటూ పక్ష పాతం వహించడం మంచిది కాదని ఉదయగిరి వైఎస్ఆర్సిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి సోమశిల అధికారుల తీరును చెప్పకనే చెప్పారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అన్ని నియోజకవర్గాల ప్రజలు ఓట్లు వేయాల్సి ఉంటుందని, ప్రతి ఎమ్మెల్యే గెలవాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. పక్షపాతం వహించి నీళ్లు తీసుకెళ్తామంటే చూస్తూ ఊరుకునేది లేదని, తాము సోమశిల ప్రాజెక్టు గేట్లు మూయగలమని హెచ్చరికలు చెప్పకనే చెప్పారు. సాగునీటి విషయంలో రాజకీయాలు తగవంటూనే జిల్లాలో సాగునీటి విషయంలో నేతల తీరును విమర్శించకనే విమర్శించారు. ఉదయగిరి నియోజకవర్గంలో కావలి కాల్వ పరిధిలో జలదంకి మండలం రైతాంగానికి సాగునీటి విషయంలో జరుగుతున్న అన్యాయాన్ని ఆయన అధికారుల ఎదుట ఎండగట్టారు. అధికారులు చెరువులకు నీళ్లు ఇస్తామని చెప్పారని, డైరెక్ట్ ఆయకట్టుకు కూడా సాగునీరు అందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బుధవారం జలదంకిలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమశిల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కావలి కాలువ పరిధిలో కావలి ఎమ్మెల్యే సాగునీటిని తీసుకెళ్తున్నారని జలదంకి ప్రాంతానికి అన్యాయం జరుగుతుందని మండల నేతలు మేకపాటి రాజగోపాల్ రెడ్డి, ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. జలదంకి మండలానికి కూడా మరో రెండు టీఎంసీలు కావాలని జిల్లా మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి విన్నవిస్తానని, ఈనెల 23న బద్వేల్ లో ముఖ్యమంత్రి పర్యటన జరగనుందని, ముఖ్యమంత్రికి ఈ విషయంపై తెలియజేసి మండల రైతాంగానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. కమ్మవారిపాలెం సర్పంచ్ తమ్మినేని సతీష్ మాట్లాడుతూ చామదల మైనర్ కింద సాగునీరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మైనర్ పై భాగంలో కావలి కాలువ కు కేటాయించిన నీటిలో ఇప్పటికే నీటిని విడుదల చేశారని కింది ప్రాంత రైతులకు కూడా న్యాయం చేయాలని ఆయన కోరారు. ఇప్పటికే రైతన్న లంతా నార్లు పోసుకొని వరి నాటేందుకు సిద్ధంగా ఉన్నారని సాగునీరిస్తే పంటలు పండించు కుంటామన్నారు. చెరువులలో ప్రస్తుతం నీళ్లు ఉన్నాయని డైరెక్ట్ ఆయకట్టు రైతన్నల పరిస్థితిని పరిగణలోకి తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఏ ఒక్క రైతు పెట్టుబడి పెట్టి నష్టపోకూడదని, మరో నాలుగు రోజుల్లో అధికారులతో మాట్లాడి పూర్తిస్థాయి కేటాయింపు జరిగేందుకు చర్యలు తీసుకుంటామని మేకపాటి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సింగయ్య, తహసిల్దార్ రమణారావు, సోమశిల ఈఈ శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి, డీ ఈ లు వెంకటరమణయ్య, వెంకటేశ్వర్లు,మహేష్, జయశంకర్, రామారావు, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, సర్పంచ్ లు రావి ప్రసాద్ ,బోడి మల్ల కృష్ణారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇసుక మదన్మోహన్ రెడ్డి, నాయకులు వల్లంరెడ్డి నరసారెడ్డి, గుర్రం జగ్గయ్య నాయుడు, దామెర్ల దేవదాసు, గుమ్మిడిరమేష్, దేవరపల్లి మధుసూదన్ రెడ్డి, కోర్సపాటి రామిరెడ్డి ,రైతులు సోమశిల ఏఈలు పాల్గొన్నారు.